క్లుప్తంగా

రోగులకు పండ్లు పంపిణీ



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు, జెడ్పీటీసీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శివరాంతో కలిసి ట్రస్టు సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గణేష్, రమేష్, గంగాధర్, కృష్ణ, పురుషోత్తం, రవి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని యంగంపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా దివంగత బొల్లం లలితమ్మ రఘుమారెడ్డి జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను సర్పంచ్ యాదగిరి రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.20116, రెండో బహుమతి రూ.10116లు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, దాతలు వంశీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

కల్వకుర్తిరూరల్: ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు భగవంతాచారి, నర్సింహారెడ్డి, సదానందం గౌడ్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో మధుసూదన్‌రెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో భీమేష్ పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం



కల్వకుర్తిరూరల్: వెల్దండ మండలం పోతెపల్లిలో నిర్మించే పురాతన హనుమాన్ దేవాలయం నిర్మాణానికి కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి రూ.లక్ష విరాళం ఆదివారం ఇచ్చారు. కొత్తపల్లి సర్పంచ్ వెంకటమ్మతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు.

స్నేహితుల చేయూత

లింగాల: మండల కేంద్రానికి చెందిన కోనేటి ఎల్లస్వామి ఇటీవల మృతి చెందాడు. 2002–2003 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పోగు చేసిన రూ.13,500లను ఆదివారం మృతుని కుటుంబానికి అందజేశారు. మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన వారిని గ్రామస్తులు అభినందించారు.

గెలుపోటములు సహజం



వెల్దండ: మండలంలోని కొట్రలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ రాములు, గ్రామస్తులు, యువకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

దళితబంధు పథకాన్ని అమలుచేయాలి



కొల్లాపూర్: దళితబంధు పథకాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ దళిత నాయకులు కలమంద శేఖర్, కుమార్ కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండో విడత దళితబంధు యూనిట్లు ప్రతి నియోజకవర్గానికి 1100 మందికి మంజూరు చేశారని గుర్తు చేశారు. వాటికి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు శీలం వెంకటస్వామి, సురేష్, నరేష్‌కుమార్ ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మన్ననూర్: స్థానిక ఓం చౌరస్తాలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ వైస్ ఎంపీపీ, వాసవీ మహిళా సంఘం జిల్లా నాయకురాలు సంబు శోభ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రహీం, నాయకులు వెంకటరమణ, సత్యనారాయణ, రమేష్, ఇస్మాయిల్, రాజు, తిరుపతి, శ్రీను, వసంత పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో..



కల్వకుర్తి జాగృతి ఆధ్వర్యంలో..



చారకొండ మండలం జూపల్లిలో

ఘనంగా భోగి సంబరాలు

కందనూలు: జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం భోగిని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి ఆవరణలో జ్ఞాన వికాస భారతి సంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జ్ఞాన వికాస భారతి అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసులు, కల్యాణ్, ఉమాదేవి, అంజి, శివాజీ యూత్ తీగల గోపాల్, బ్రహ్మాచారి, గోపాల చారి, సోమ ప్రగతి గౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని 23వ వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో జయ, అనిత, సువర్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మండల వ్యాప్తంగా భోగి మంటలను కాచుకొని తలస్నానాలు చేసి సజ్జ రొట్టెలను చేసుకుని ఆరగించారు. చిన్నారులు గాలి పటాలను ఎగురవేశారు. పట్టణంలోని భ్రమరాంబ దేవాలయం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు జెడ్పీటీసీ అనురాధ బహుమతులు పంపిణీ చేశారు. నల్లపు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మనోహర్, జయమ్మ, మల్లేష్, శారద, మహిళలు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో యూత్‌ఫర్ సేవ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి మంటలలో డీఎస్పీ పార్థసారథి హాజరయ్యారు. అనంతరం మహిళలు కోలాటాలు, నృత్యాలతో ఆకట్టుకున్నాయి. గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించామని అసోసియేషన్ అధ్యక్షుడు ఎజాస్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్య, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు రమేష్‌బాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, యూత్‌ఫర్ సేవ సభ్యులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో భోగి మంటలు కాచుకుంటున్న ప్రజలు

కొల్లాపూర్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఇళ్లముందు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. చిన్నారులు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున భోగి మంటలు వేసి మహిళలు దాండియా ఆడారు. జాగృతి జిల్లా కన్వీనర్ పావని, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు. మండలంలోని తాండ్ర గ్రామంలో దివంగత కాయతి ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

తాడూరు: భోగి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని చర్ల ఇటిక్యాలలో రాజేందర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు జెడ్పీటీసీ రోహిణీ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, పలు గ్రామాల్లో భోగి వేడుకలు నిర్వహించారు. పలు ఇండ్ల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మాంకాళ మిట్ట దగ్గర ముగ్గుల పోటీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఈశ్వర్, తిమ్మస్వామి, చందు, లావణ్య, సుమిత్ర, సుమతి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో భోగి మంటలు వేసుకున్నారు. ఇళ్ల ముందు రంగులతో రంగవల్లులు అద్ది సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్ బహుమతులు అందజేశారు. ముజ్జుబాయ్, మహిళలు తదితరులు ఉన్నారు.



తెలకపల్లిలో..



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో



తాడూరు మండలం చర్ల ఇటిక్యాలలో..

బాధిత కుటుంబానికి నగదు అందజేత



నగదు అందజేస్తున్న 108 సిబ్బంది

తెలకపల్లి: నాగర్‌కర్నూల్ మండలంలో ఎండబెట్ల గ్రామానికి చెందిన వేపూరి ధర్మయ్య ఆదివారం అచ్చంపేట నుంచి బైకుపై నాగర్‌కర్నూల్ వెళ్తుండగా మండలంలోని రాకొండ సమీపంలో బైకు అదుపు తప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో ధర్మయ్యకు తీవ్రగాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడి వద్ద ఉన్న రూ.76500 నగదును, సెల్‌ఫోన్ ఇతర వస్తువులను కుటుంబ సభ్యులకు ఈఎన్‌టీ శ్రీకాంత్, పైలెట్ రాముడు, తదితరులు అందజేశారు.

ముమ్మరంగా ఓటరు నమోదు

కందనూలు: జిల్లా కేంద్రంలోని జామియా మసీద్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఓటరు నమోదు, సవరణల ప్రక్రియ ముమ్మరంగా కొనసాగింది. మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు టెక్నికల్ టీం ను రప్పించి ఓటకె నమోదు ప్రక్రియతో పాటు తప్పుల సవరణలు, ఫొటోల మార్పు తదితర ప్రక్రియను పూర్తి చేసినట్లు మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్ పేర్కొన్నారు. ఖాజా బాబా, అబ్దుల్లా, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం



చారకొండ: మండలంలోని జూపల్లిలో ఆదివారం కాటమయ్య ఆలయంలో భక్తిశ్రద్ధలతో యజ్ఞం నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమం ఏర్పాటు చేశారు. అనంతరం సత్తూరి పద్మ దశరథంగౌడ్ తల్లిదండ్రులు సాయమ్మ, రామస్వామి జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఉసేన్ గౌడ్, దశరథం గౌడ్, సభ్యులు లింగయ్య గౌడ్, వెంకటయ్యగౌడ్, కొండల్ గౌడ్, శ్రీరాములు ,వెంకట్ గౌడ్, ఎల్లగౌడ్, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, సిద్దయ్య గౌడ్, సైదులు, పాల్గొన్నారు.

చదువులు సాగేదెట్లా?

ప్రాథమిక పాఠశాలలో సమస్యలు తిష్ట



తడిగా ఉన్న పాఠశాల గది



దెబ్బతిన్న బ్లాక్ బోర్డు

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా సత్ఫలితాలవ్వడం లేదు. కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల తరబడి సమస్యలు తిష్ట వేసినా పట్టించుకునేవారే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. మండలంలోని సుద్దకల్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో అధికారులు, పాలకులు విఫలం అయ్యారని విమర్శలు వినిపిస్తున్నారు. పాఠశాలలో గోడలు సరిగ్గా లేకపోవడంతో బ్లాక్ బోర్డులు కూడా పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులకు పాఠాలు అర్థంకాక సతమతమవుతున్నారు.

వర్షకాలంలో మరింత అధ్వానం

అసలే కనీస వసతుల లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతుంటే మూనుగుతున్న నక్కపై తాటికాయ పడ్డట్టు చందంగా వర్షాకాలంలో పాఠశాల దుస్థితి మారింది. బెంచీలు, బోర్డులు లేక సతమవుతుంటే పాఠశాల స్లాబు సరిగ్గా లేకపోవడంతో గదుల్లోకి వర్షపునీరు కారుతోంది. దీంతో గోడలు నాచుపట్టి అపరిశుభ్రంగా దర్శనిమస్తున్నాయి. కింద కూర్చునేందుకు కూడా వీలులేకుండా పోతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు కూడా ఏర్పాటు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

విద్యార్థులకు తప్పని తిప్పలు

మండలంలోని ప్రాథమిక పాఠశాలలో మొత్తం నాలుగు గదులు ఉన్నాయి. ఇందులో రెండు గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. మిగిలిన రెండు గదుల్లోనే పాఠాలు బోధించాల్సిన దుస్థితి నెలకొంది. మొత్తం ఐదు తరగతులకు గాను 45 విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. తరగతి గదుల కొరతతో కారణంగా రెండు, మూడు తరగతుల విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. సొంత డబ్బులు వెచ్చించి కుర్చీలు కొనుగోలు చేశామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

బ్లాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలి



పాఠశాలలో బ్లాక్ బోర్డులేక ఇబ్బందులు పడుతున్నాం. తాగేందుకు నీరు లేదు. అందరిని వరండాలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. వర్షాకాలంలో వర్షపునీరు తరగతిగదిలోకి నీరు కారుతోంది. పాఠశాలకు పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

కల్పన, 4వ తరగతి విద్యార్థి

పాలకులు చొరవ తీసుకోవాలి



అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకువచ్చి సహాయ సహకారాలు అందించాలి. పాఠశాలలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తా. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

బాలమణి, ప్రధానోపాధ్యాయురాలు

అయోధ్య రాముడి అక్షతల పంపిణీ

కందనూలు: జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో పవిత్రమైన అయోధ్య రాములవారి అక్షింతలు, జెండాలను ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ నామస్మరణ మార్మోగింది.



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం హౌసింగ్‌బోర్డులో అక్షతలు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

చారకొండ: మండలంలోని జూపల్లి, మర్రిపల్లిలో అయోధ్య రాముడి అక్షతలకు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపుగా పురవీధులగుండా శ్రీరామ నామాన్ని జపిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి అక్షతలను వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ నరేష్ నాయక్, ఉప సర్పంచ్ కేశవరెడ్డి నాయకులు కొండల్ గౌడ్, బాలరాజు, రాములు యాదవ్, వెంకట్ గౌడ్, ఆయా గ్రామాల్లో నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

తాడూరు: మండలంలోని సిర్సవాడలో అయోధ్య రాముడి అక్షతలకు పూజలు నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేశారు.



చారకొండ మండలం మర్రిపల్లిలో

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



సోమశిల వేంకటేశ్వర కల్యాణంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిలలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అంతకు ముందు స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం సోమేశ్వరాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. లలితాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దిలేటి, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని రామమందిరం, మాధవ స్వామి దేవాలయాల్లో ఉదయం, బండాయిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాత్రి గోదాదేవి, రంగనాధస్వామి దేవతామూర్తుల కల్యాణోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సతీసమేతంగా ఉత్సవాలకు హాజరై దేవతామూర్తులను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తరలివచ్చారు. శాస్త్రోక్తంగా పురోహితులు కల్యాణ తంతును జరిపించారు. ఆలయ చైర్మన్ మనోహర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు.



అప్పాజిపల్లి నరసన్న గుట్టపై కల్యాణంలో పాల్గొన్న రాజేష్‌రెడ్డి దంపతులు

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి నరసన్న గుట్టపై స్వయంభూ లక్ష్మీ నరసింహ్మా స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా కొనసాగింది. జిలకర్రబెల్లం, మాంగల్యాధారణ, తలంబ్రాలు వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు.

బ్రిడ్జిపై రక్షణ గోడలు నిర్మించాలి



వెల్దండ మండలం చెర్కూర్-గాన్‌గట్టుతండా గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి

వెల్దండ: మండలంలోని గాన్‌గట్టుతండా–చెర్కూర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జిపై రక్షణగోడలు లేకపోవడంతో ఇరుగ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శిథిలావస్థకు చేరుకుందని అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళలో వాహన దారులు ప్రమాదాల భారిన పడి గాయాలైన ఘటనలు ఉన్నాయి. అధికారులు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వాహనాలు అదుపుతప్పితే బొల్లంపల్లి చెరువులో పడిపోవల్సిందే. శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి నిర్మాణంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారాని కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప పూజ

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని శబరిమలలో మకర జ్యోతి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అయ్యప్ప విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది కవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.